31వ తేదీ వరకూ సెక్షన్ 30 అమలు

డిఎస్‌పి బి.రఘువీర్

ప్రజాశక్తి - మండపేట

ఈ నెల 1నుంచి 31 వరకు సెక్షన్ అమలులో ఉందని డిఎస్‌పి బి.రఘువీర్ తెలిపారు. ఈ సందర్భంగా బుధవారం విలేకరులతో మాట్లాడుతూ మాట్లాడుతూ రామ చంద్రపురం సబ్ డివిజన్ పరిధిలో ఉన్న రామచంద్రపురం, ద్రాక్షా రామ, పామర్రు, మండపేట టౌన్, మండపేట రూరల్, అంగర, రాయవరం పోలీస్ స్టేషన్ల పరిధిలో సెక్షన్ 30 యాక్ట్ అమల్లో ఉంచుతున్నట్లు తెలిపారు. ముందస్తు అనుమతి లేకుండా సభలు, సమావేశాలు, ర్యాలీలు,ఊరేగింపులు వంటివి నిర్వహించరాదని ఆయన తెలిపారు. సభలు, సమావేశాలు అవసరం అనుకుంటే రామచంద్రపురంలోని తమ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలన్నారు.

ప్రజారోగ్యం పట్టదా..?

- సమ్మె బాటలో పిహెచ్‌సిల వైద్యులు
- ఒపి సేవలు నిలిపివేసి ఆందోళన
- ప్రభుత్వం స్పందించకపోతే ఉధృతం

రాజమహేంద్రవరంలోని డిఎంహెచ్‌ఒ కార్యాలయం వద్ద వైద్యుల ఆందోళన

ప్రజాశక్తి-కాకినాడ ప్రతినిధి

ఒక వైపు ప్రభుత్వ వైద్య రంగాన్ని సర్కారు పిపిపి పద్ధతిలో ప్రైవేటుకు అప్పగించాలని చూస్తోంది. మరోవైపు ఇప్పటికే ప్రభుత్వ ఆసుపత్రుల్లో సేవలు అందిస్తున్న వైద్యుల సమస్యల పట్ల తీవ్ర నిర్లక్ష్యాన్ని ప్రదర్శిస్తోంది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రైవేటు రంగం వైపు ఎక్కువగా మొగ్గు చూపిస్తోంది. అందుచేతనే ప్రభుత్వ రంగాన్ని పూర్తిగా విస్మరిస్తోంది. ఈ నేపథ్యంలోనే పేద, సామాన్య వర్గాల ప్రజారోగ్యాన్ని పట్టించుకోవడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. దీంతో సమస్యల పరిష్కారం కోసం పిహెచ్‌సిల వైద్యులు సమ్మెబాట పట్టారు. అనేకసార్లు ప్రభుత్వానికి విన్నవించినా పట్టించుకోని పరిస్థితుల్లో ఒపి సేవలను సైతం నిలిపివేశారు. ఇప్పటికైనా స్పందించకపోతే ఉద్యమం ఉధతం చేస్తామంటూ ప్రభుత్వాన్ని ఈ సందర్భంగా వైద్యులు హెచ్చరిస్తున్నారు.

కాకినాడ జిల్లాలో 37 పిహెచ్‌సిలు ఉండగా అందులో 104 మంది రెగ్యులర్ వైద్యులు విధులు నిర్వర్తిస్తున్నారు. అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో రోజుకు సుమారు 3 వేల మంది సామాన్యులు ఒపి సేవలు పొందుతున్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలో 42 పిహెచ్‌సిలు, 102 మంది రెగ్యులర్ వైద్యులు పని చేస్తున్నారు. తూర్పు గోదావరి జిల్లాలో 41 పిహెచ్‌సిలు ఉన్నాయి. వీటిలో 82 మంది వైద్యులు పని చేస్తున్నారు.

గ్రామీణ ప్రాంతాల్లో పేద, మధ్య తరగతి వర్గాల ప్రజలకు నిత్యం వీటి ద్వారానే వైద్య సేవలు అందుతున్నాయి. సాధారణ వైద్య పరీక్షలతో బాటు మాతాశిశుఆరోగ్య సేవలు, టీకాలు వేయడం, కౌన్సెలింగ్, ఆరోగ్య విద్య, చిన్నపాటి శస్త్రచికిత్సలు, సామాజిక ఆరోగ్య కార్యకలాపాలు ఉంటాయి. ప్రజల ఆరోగ్య అవసరాలను తీర్చడమే వీటి ప్రధాన లక్ష్యం. పలు పిహెచ్‌సిలలో ప్రభుత్వం అన్ని రకాల సదుపాయాలూ కల్పించకపోయినా వైద్యులు రోగులకు సేవలు అందించడంలో ముందుంటున్నారు. కొన్నేళ్లుగా ఈ వైద్యులు అనేక సమస్యలను ఎదుర్కొంటున్నారు. వీటిని పరిష్కరించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నప్పటికీ పట్టించుకోవడం లేదు. విధిలేని తప్పనిసరి పరిస్థితుల్లో డాక్టర్లు ఆందోళన బాట పట్టారు.

ప్రస్తుతం పిహెచ్‌సి వైద్యులు ఆందోళన బాటలో ఉన్నారు. ప్రభుత్వం స్పందించకపోతే ఉద్యమాలను తీవ్రతరం చేస్తామంటూ ఈ సందర్భంగా వారు హెచ్చరిస్తున్నారు. సర్వీస్‌లో ఉన్న వైద్యులకు గతంలో 30 శాతం క్లినికల్, 50 శాతం నాన్ క్లినికల్ రిజర్వేషన్ ఉండేదని, జిఒ నంబర్ 85 ద్వారా ఈ కోటాను 15, 30 శాతానికి కుదించివేయడం తగదని డాక్టర్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ సంవత్సరం ప్రభుత్వం జిఒ 99 ద్వారా ఆరు బ్రాంచిల నిబంధన తీసుకుని వచ్చిందన్నారు.

దీని ప్రకారం, 15 శాతానికి కుదించిన క్లినికల్ సీట్ల రిజర్వేషన్ రేడియాలజీ, మెడిసిన్, సర్జరీ, పీడియాట్రిక్స్, గైనకాలజీ, అనస్థీషియా బ్రాంచీలకు మాత్రమే వర్తింపజేసిందని తెలిపారు. దీనిపై తామంతా గత కాలంగా ప్రశ్నిస్తున్నా ప్రభుత్వం ఏమాత్రం స్పందించడం లేదని విమర్శించారు. ఎంబిబిఎస్ చదివి వైద్యాధికారిగా నియమితులైన వారు పీజీ చదువుకోవడానికి ప్రభుత్వం అనేక షరతులు పెట్టిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రూ.50 లక్షల ష్యూరిటీ ఇవ్వాలని, కనీసం పదేళ్ల ప్రభుత్వ సర్వీసులో అదే హోదాలో పని చేస్తామంటూ బాండ్ రాయాలని చెబుతోందని తెలిపారు.

తప్పనిసరి పరిస్థితుల్లో ఆందోళన బాట

పెండింగ్‌లో ఉన్న సమస్యల పరిష్కారానికి ఎపి పిహెచ్‌సి వైద్యుల సంఘం పిలుపు మేరకు వైద్యులు తప్పనిసరి పరిస్థితుల్లో సమ్మె బాట పట్టారు. దీన్ని దశలవారీగా నిర్వహించనున్నట్టు సంఘం నాయకులు తెలిపారు. ఆందోళనలో భాగంగా రెండు రోజులు నల్ల రిబ్బన్లతో నిరసన తెలిపారు. అధికారిక వాట్సాప్ గ్రూపుల నుంచి వైదొలిగారు. సోమవారం నుంచి ఒపి సేవలను బహిష్కరించారు. బుధవారం జిల్లా కేంద్రం కాకినాడ డిఎం అండ్ హెచ్‌ఒ కార్యాలయం వద్ద ఆందోళన చేశారు. 2న విజయవాడకు దీక్షా యాత్ర నిర్వహిస్తామని తెలిపారు. అప్పటికీ స్పందించకపోతే 3న నిరాహార దీక్షలు చేపడతామని వైద్యులు హెచ్చరించారు.

హామీల అమలు ఏదీ..?

డైరెక్టర్ ఆఫ్ హెల్త్ పరిధిలో పని చేస్తున్న ఎంతో మంది వైద్యాధికారులకు 20 ఏళ్లుగా పదోన్నతులు లేవు. వారికి పదోన్నతులిస్తామని ఎన్నికల వేళ అసోసియేషన్ నాయకులకు కూటమి ప్రభుత్వం హామీని ఇచ్చినా అమలు చేయడం లేదు. సమస్యలపై గడ్డ ఏడాది ఇదే సమయంలో ఆందోళన బాట పట్టగా హామీలు ఇచ్చి మరిచిపోయారు. ఎవ న్యాయమైన డిమాండ్ల సాధన కోసం ఆందోళన చేస్తుంటే ఉన్నతాధికారులు మాపై ఒత్తిడి తీసుకొచ్చే విధంగా మాట్లాడుతున్నారు.

-డాక్టర్ జి.రాజ్ కుమార్ ఎపి పిహెచ్‌సిడిఎ కాకినాడ జిల్లా అధ్యక్షుడు.

పరిష్కరించకుంటే ఉద్యమం ఉధృతం

మా సమస్యలను అనేకసార్లు విన్నవించినా ప్రభుత్వం పట్టించుకోవడం లేదు. అందుకే దశలవారీగా ఆందోళనలకు రాష్ట్ర సంఘం పిలుపు ఇచ్చింది. ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా వ్యాప్తంగా విధులను బహిష్కరించి నల్ల బ్యాడ్జీలు ధరించి సమ్మెబాట పట్టాము. ప్రభుత్వం తక్షణమే స్పందించాలి లేకపోతే మా ఆందోళనను మరింత ఉధృతం చేస్తాం.

- డాక్టర్ పి.సందీప్, ఎపి పిహెచ్‌సిడిఎ. కాకినాడ జిల్లా ప్రధాన కార్యదర్శి.

మా వృత్తిలో ఎదుగదల లేదు

గ్రామీణ ప్రాంతాల్లో అన్ని పిహెచ్‌సిలలో వైద్య సేవలు అందిస్తున్న మేమంతా ప్రభుత్వ తీరుతో ఈ వృత్తిలో ఎటువంటి ఎదుగుదలా లేకుండా ఉన్నాము. కార్పొరేట్ సంస్థలో చేరే ఉద్యోగికి కూడా ఇన్ని కఠిన షరతులు ఉండవు. ప్రభుత్వం విధించిన నిబంధనలను సడలించాలని గత కొన్నేళ్లుగా విజ్ఞప్తి చేస్తున్నా పట్టించుకోని పరిస్థితి ఉంది. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించాలి.

- డాక్టర్ మౌనిక, తూరంగి పిహెచ్‌సి వైద్యాధికారి.

అధికారులు అప్రమత్తంగా ఉండాలి

వరద ప్రభావిత ప్రాంతాన్ని పరిశీలించిన కలెక్టర్ మహేష్‌కుమార్

అయినవిల్లిలంకలో వరద ఉధృతిని పరిశీలిస్తున్న కలెక్టర్

ప్రజాశక్తి - అయినవిల్లి

గోదావరిలో వరద నీటి మట్టాలు పెరుగుతున్న దష్ట్యా అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ ఆర్.మహేష్‌కుమార్ అన్నారు. కొత్తపేట ఆర్‌డిఒ. శ్రీకర్‌తో కలిసి కొత్తపేట మండలం, అయినవిల్లి లంక గ్రామంలోని తొగరాపాయ వంతెన వద్ద ఉన్న వరద ప్రభావిత ప్రాంతాన్ని కలెక్టర్ బుధవారం పరిశీలించారు. వరద నీటి మట్టాలు పెరుగుతున్న కారణంగా తీసుకోవాల్సిన ముందుజాగ్రత్త చర్యలపై అన్ని ప్రభుత్వ శాఖల అధికారులకు ఆయన ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా తహశీల్దార్, ఎంపిడిఒ, ఎఇఇ (ఇరిగేషన్) అయినవిల్లి రెవెన్యూ, వైద్య, పోలీసు, పంచాయతీ సిబ్బందితో కలెక్టర్ మాట్లాడి ఎప్పటి కప్పుడు అప్రమత్తంగా ఉండి ప్రజలకు సహాయం అందించాలని సూచించారు. వరద ముంపునకు గురయ్యే ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించడానికి తగిన ఏర్పాట్లు చేయాలని అధికారులకు ఆదేశించారు. అవసరమైన రెస్క్యూ మరియు సహాయక బందాలను సిద్ధంగా ఉంచాలని తెలిపారు. అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేసి ఎలాంటి ఆస్తి, ప్రాణ నష్టం జరగకుండా చూడాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు.

అప్పనపల్లికాజ్ వే పై వరద నీరు

లంక గ్రామాలకు స్తంభించిన రవాణా వ్యవస్థ

మామిడికుదురు: గోదావరి వరద ఉధృతి పెరగడంతో గ్రామాలకు వెళ్లే ప్రధాన రహదారులు జలదిగ్బంధంలో చిక్కుకొని బుధవారం రవాణా వ్యవస్థ సంభవించి పోయింది. బుధవారం అప్పనపల్లి కాజ్ వే పై నాలుగు అడుగుల మేర వరద నీరు ప్రవహిస్తుండడంతో అధికారులు రాకపోకలు నిలిపివేశారు. లంక గ్రామాలలో పెళ్లి ముహూర్తాలు ఎక్కువగా ఉండడంతో రాకపోకలు సాధించేందుకు తీవ ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అప్పనపల్లి బాలబాలాజీ స్నానఘట్టములో అమృత లింగేశ్వర స్వామి విగ్రహం పూర్తిగా, గరుత్మంతుడు విగ్రహం 3 వంతుల పైగా మునిగిపోయింది. బాడవలు కనకదుర్గమ్మ వారి ఆలయ ప్రాంగణం వరద నీరు చుట్టుముట్టుంది.

చేనేత బకాయిలు వెంటనే చెల్లించాలి

అంగర గణపతిచేనేత సొసైటీ వద్ద రిలే దీక్షలు

ప్రజాశక్తి - కపిలేశ్వరపురం

చేనేత బకాయిలు ప్రభుత్వం వెంటనే చెల్లించాలంటూ చేపట్టిన రిలే నిరాహార దీక్షలు బుధవారం నాలుగవ రోజుకు చేరింది. కపిలేశ్వరపురం మండలం అంగర శ్రీ గణపతి చేనేత సహకార సొసైటీ వద్ద పారిశ్రామిక సంఘ సభ్యుల ఆధ్వర్యంలో నిర్వహించిన రిలే దీక్షలో చేనేత సంఘ నాయకులు శలా సుబ్రహ్మణ్యం , శలా వీర్రాజు బల్లా కోటేశ్వరరావు మాట్లాడుతూ 2025 సెప్టెంబర్ 26వ తేదీ నాటికి సుమారుగా రూ.3.85కోట్లు ప్రభుత్వం నుంచి బకాయిలు రావలసి ఉన్నాయని తెలిపారు. ఎన్ డిఎ కూటమి ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిన ప్రకారం ఏడాదికి రూ.25 వేల సాయం, హ్యాండ్ లూమ్‌కి 200 యూనిట్లు కి ఉచిత విద్యుత్ సరఫరా వంటి హామీలు ఇంత వరకు అమలు చేయలేదన్నారు. తమకు రావలసిన బకాయిలు ప్రభుత్వం వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. నిరసన దీక్షలో పాల్గొన్న వారికి పలువురు ప్రజా సంఘాల నాయకులు సంఘీభావం తెలిపారు. కార్యక్ర మంలో కట్టా రామారావు, శలా వీర్రాజు, శలాలోకేశ్వరరావు, శలా కోటేశ్వరరావు, మత్స వీర గణేశ్వర రావు, తేలు సత్యనారాయణ, సంఘం సభ్యులు, పాల్గొన్నారు.

సన్మానించిన ఎంఎల్‌ఎ సుబ్బరాజు

డిఎస్‌సిలో ఎంపికైన అభ్యర్థులకు సన్మానం

ప్రజాశక్తి - ముమ్మిడివరం

మండలంలోని ఠానేలంక పంచాయతీ పరిధిలోని స్థానిక సొసైటీ కార్యాలయం నందు బుధవారం మెగా డిఎస్‌సిలో ఎంపికైన అభ్యర్థులను బుధవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సభకు ఎంఎల్‌ఎ దాట్ల సుబ్బరాజు ముఖ్య అతిథిగా పాల్గొని ఉపాధ్యాయ నియామక పత్రాలు అందుకున్న కడలి బాలాజీ (ఇంగ్లిష్‌స్కూల్ అసిస్టెంట్, ముమ్మిడివరం), కె.పెద్దిరాజు (సోషల్‌స్టడీస్ స్కూల్ అసిస్టెంట్, కందికుప్ప), డి.సంధ్యా ప్రియ (ఎస్‌జిటి, అయినాపురం), పి.సాయి లక్ష్మి (ఎస్‌జిటి, అయినాపురం), జి.హరికదేవి (ఎస్‌జిటి, సిహెచ్.గున్నెపల్లి), ఆర్.పార్వతిదేవి (ఫిజికల్ ఎడ్యుకేషన్, ముమ్మిడివరం)లను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఎంఎల్‌ఎ సుబ్బరాజు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీ ప్రకారం మెగా డిఎస్‌సి నిర్వహించి, ఎంపికైన వారికి నియామక పత్రాలు ఇచ్చి మాట నిలుపు కుందన్నారు. ఈ కార్యక్రమంలో గుత్తుల సాయి, గుద్దటి జమ్మి, గోధాసి పుండరిష్, బద్రి రమా, ఇసుకపట్ల ఈశ్వర్ కుమార్, విత్తనాల అర్జునరావు, కుంచనపల్లి నారాయణ, బొక్కా సత్తిబాబు, తహశీల్దార్ టి.సుభాష్, ఎంపిడిఒ దీక్షితులు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

మాజీ స్పీకర్ బాలయోగి సేవలు చిరస్మరణీయం

అమలాపురంలో బాలయోగి జయంతిలో పాల్గొన్న ఎంపీ హరీష్

ప్రజాశక్తి - యంత్రాంగం

మాజీ స్పీకర్ జిఎంసి బాలయోగి జయంతిని బుధవారం జిల్లాలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విగ్రహాలకు ప్రజాప్రతినిధులు, కూటమి నాయకులు తదితరులు పూలమాలలు వేసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ బాలయోగి సేవలు చిరస్మరణీయమని అన్నారు. ఈ సందర్భంగా సేవా కార్యక్రమాలు నిర్వహించారు. **అమలాపురం/ ఐ.పోలవరం :** లోకసభ మాజీ స్పీకర్ జిఎంసి బాలయోగి 74వ జయంతి సందర్భంగా జయంతిని ఎంపీ గంటి హరీష్ బుధవారం ఘనంగా నిర్వహించారు. తమ నివాసంలో పూజా కార్యక్రమం నిర్వహి ంచిన ఎంపీ అనంతరం స్వగ్రామమైన ఎదుర్లంక గ్రామంలో జరిగిన మాజీ స్పీకర్ బాలయోగి జయంతిలో పాల్గొన్నారు. బాలయోగి విగ్రహానికి గ్రామస్తులతో కలిసి పూలమాలలు వేసి అర్పించారు. స్థానిక ఎంఎల్‌ఎ దాట్ల సుబ్బరాజు, ఎంఎల్‌సి పేరాబత్తుల రాజశేఖర్‌తో కలిసి మహిళలకు చీరలు పంపిణీ చేశారు. అనంతరం అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. అక్కడ నుంచి ఎదుర్లంక హైవేపై ఉన్న బాలయోగి విగ్రహానికి మంత్రి వాసంశెట్టి సుభాష్, మాజీ మంత్రి చిక్కాల రామచంద్రరావు, మాజీ ఎంఎల్‌ఎ చెల్లి వివేకానందతో కలిసి నివాళులు అర్పించి కేక్ కటింగ్ చేశారు. అలాగే వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేశారు .అనంతరం అమలాపురం బాలయోగి ఘాట్‌కు చేరుకుని బాలయోగి విగ్రహానికి స్థానిక ఎంఎల్‌ఎ అయితాబత్తుల ఆనందరావు, రెడ్డి అనంత కుమారి, రెడ్డి సుబ్రహ్మణ్యం, మెట్ల రమణబాబు లతో కలిసి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం స్థానిక జిల్లా రవాణాశాఖ కార్యాలయ ఆవరణలో ఉన్న బాలయోగి విగ్రహానికి పూలమాలలు వేసి ఎంపీ హరీష్ నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ముమ్మిడివరం మార్కెట్ కమిటీ ఛైర్మన్ ఓగూరి భాగ్యశ్రీ, గుత్తుల సాయి, మండల పార్టీ అధ్యక్షులు సాగిరాజు సూరిబాబురాజు, రాయపురెడ్డి నీల



ఉప్పలగుప్తంలో బాలయోగి విగ్రహం వద్ద నాయకుల నివాళి

కంఠేశ్వరరావు, బొంతుప్రసాద్, తదితరులు పాల్గొన్నారు. **ఉప్పలగుప్తం:** స్థానిక బాల యోగి పార్కులో గల మాజీ స్పీకర్ బాలయోగి విగ్రహానికి నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు అరిగెల నానాజీ, రాష్ట్ర ఆక్వా కల్చర్ అభివృద్ధి కమిటీ డైరెక్టర్, రైస్ మిల్లర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు దేశంశెట్టి లక్ష్మీ నారాయణ, రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ కంకటాల రామం, ఎఎంసి మాజీ ఛైర్మన్ నిమ్మకాయల సూర్యనారాయణమూర్తి, సహకార సొసైటీ అధ్యక్షులు చిక్కం ఉమేష్, నాయకులు పాల్గొన్నారు. **అయినవిల్లి:** కె.జగన్నాథపురం గ్రామంలో మాజీ స్పీకర్ బాలయోగి జయంతి నిర్వహించారు. గ్రామంలోని వృద్ధులు, నిరుపేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు. పలువురు నాయకులు పాల్గొన్నారు. **ఆలమూరు:** స్థానిక టిడిపి కార్యాలయం వద్ద మాజీ స్పీకర్ బాలయోగి చిత్ర పటానికి పూలమాలలు వేసి పార్టీ నాయకులు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు ఈదల సత్తిబాబు, గ్రామ పార్టీ ప్రెసిడెంట్ ఈదల రాంబాబు, ఎఎంసి మాజీ ఛైర్మన్ ఈదల నల్లబాబు, వార్డ్‌మెంబర్ రామానుజుల శేష గిరిరావు, ఎఎంసి ఉపాధ్యక్షుడు కేతా రాంబాబు తదితరులు పాల్గొన్నారు. **అంబాజీపేట:** మండల పరిషత్ కార్యాలయం వద్ద అఖిలపక్ష నాయకులు మాజీ స్పీకర్ బాలయోగి విగ్రహానికి పూలమాలలు వేశారు. కార్యక్రమంలో ఎంపిపి దొమ్మేటి వెంకటేశ్వరరావు, రాష్ట్ర శెట్టిబలిజ డైరెక్టర్ బొంతు గంగాధరరావు, రాష్ట్ర ఇరిగేషన్ డైరెక్టర్ శిరిగినీడి వెంకటేశ్వరరావు, సర్పంచ్ నాగాబత్తుల శాంతాకుమారి, సుబ్బారావు, గూడాల ఫణి, జడ్‌పిటిసి సభ్యురాలు బూడిద వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు. **ముమ్మిడివరం:** నగర పంచాయతీ పరిధిలోని స్థానిక బుద్దపార్కు ఆవరణలో బుధవారం బాలయోగి జయంతి నిర్వహించారు. కార్యక్రమంలో గొలకోటి దొరబాబు, పొద్దోకు నారాయణరావు, తాడి నరసింహారావు, కుంచనపల్లి నారాయణ,గుద్దటి జమ్మి, గోదసి పుండరీష్, చిక్కాల అంజిబాబు తదితరులు పాల్గొన్నారు.

పాతఇంజరంలో దుప్పట్లు పంపిణీ చేస్తున్న మంత్రి సుభాష్

అంబాజీపేటలో బాలయోగి జయంతి

కార్యక్రమంలో మాట్లాడుతున్న లక్ష్మీనారాయణ

అక్షర ఆంధ్రపై శిక్షణ

ప్రజాశక్తి - ఉప్పలగుప్తం

గొల్లవిల్లి నిమ్మకాయల చిన రాజప్ప కళ్యాణ మండపంలో బుధవారం జిల్లా వయోజన విద్యాశాఖ ఆధ్వర్యంలో మండల స్థాయి అక్షర ఆంధ్రా (ఉల్లాస్) కార్యక్రమంపై ఉపాధి మహిళా కూలీలు, డ్వాక్రా సంఘాల మహిళలకు శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఆక్వా అభివద్ధి కమిటీ డైరెక్టర్, రైస్ మిల్లర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు, మాజీ జడ్‌పిటిసి సభ్యుడు దేశంశెట్టి లక్ష్మీనారాయణ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ అక్షరాస్యులు కావాలన్నదే ప్రభుత్వ ఆలోచనని అన్నారు. ఉపాధి మహిళా కూలీలు డ్వాక్రా సంఘాల మహిళలకు క్రియాత్మక, ఆర్థిక, డిజిటల్ అక్షరాస్యతపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా అక్షర ఆంధ్రా పుస్తకాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో అక్షర ఆంధ్రా నోడల్ అధికారి జి.విజయ్ భాస్కరరావు, ఎంపిడిఒ ,డి.కష్ణ,ఉపాధి ఎపిఒ,ఎం. వీరబాబు, వెలుగు ఎపిఎం అయితాబత్తుల సురేంద్ర, వాలంటరీ టీచర్స్,ఉపాధి, వెలుగు సిబ్బంది పాల్గొన్నారు.

వెంకన్న ఆలయ అభివృద్ధి పనుల పరిశీలన

అభివృద్ధి పనులను పరిశీలిస్తున్న ఇంజినీరింగ్ బృందం

ప్రజాశక్తి - ఆత్రేయపురం

వాడపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ అభివృద్ధి పనులను బుధవారం దేవాదాయ ధర్మాదాయ శాఖ ఇంజినీరింగ్ అధికారులు బృందం ఆలయ ఛైర్మన్ ముదునూరి వెంకటరాజు, ఆలయ డిసి నల్లం సూర్య చక్రధర్ రావుతో కలిసి పరిశీలించారు. నూతన పార్కింగ్ ప్రదేశం, వకుళమాత అన్నదాన భవన నిర్మాణ పనులతో పాటు, నూతన పార్కింగ్ ప్రదేశం నుంచి దుర్గ గుడి వరకు సిమెంట్ రోడ్డు, పనులు మరియు వికలాంగుల క్యూ లైన్లు, రథశాల ఏర్పాటు పనులు, అన్నదాన కేంద్రం వద్ద నూతన టాయిలెట్లు, పార్కింగ్ వద్ద టాయిలెట్లు పనులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఇఇ టి.దుర్గేష్ కుమార్, డిఇఇ ఎన్.ఉదయభాస్కర్, ఇంజినీరింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

నిత్యాన్నదానానికి రూ.25 వేల విరాళం

దాతలకు చిత్రపటం అందజేత

ప్రజాశక్తి - అయినవిల్లి

అయినవిల్లి విఘ్నేశ్వర స్వామి ఆలయంలో నిత్యాన్నదాన నిధికి ఆలమూరు మండలం పెనికేరు గ్రామానికి చెందిన ఉప్పలపాటి గణేష్‌రావు, నాగమణి దంపతులు రూ.25 వేల విరాళం ఇచ్చినట్లు ఇఒ తెలిపారు. వీరికి స్వామి వారి చిత్రపటాన్ని బహూకరించారు.

అభివృద్ధి, సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

ప్రజాశక్తి - కొత్తపేట

అభివృద్ధి, సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని ఎంఎల్‌ఎ బండారు సత్యానందరావు అన్నారు.మందపల్లి గ్రామంలో మందపల్లి వంతెన నుంచి గ్రామ పంచాయతీ కార్యాలయం వరకు రూ.40 లక్షలతో నూతనంగా నిర్మించిన రహదారిని ఎంపీ హరీష్ మాదుర్‌తో కలిసి ఎంఎల్‌ఎ బండారు సత్యానందరావు బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంఎల్‌ఎ బండారు మాట్లాడుతూ మందపల్లి ఆలయానికి నడిచి వెళ్లే యాత్రికులకు గ్రామ ప్రజలకు ఈ రోడ్డు నిర్మాణంతో ఎంతో ప్రయోజనం కలుగుతుందన్నారు. గతంలో వారు పడిన ఇబ్బందులు తొలగిపోతాయని అన్నారు. మాజీ స్పీకర్ జిఎంసి బాలయోగి జయంతి రోజున ఈ రోడ్డు ప్రారంభోత్సవం జరగడం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో బిసి కో-ఆపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్ ఛైర్మన్ రెడ్డి అనంతకుమారి, కొత్తపేట జనసేన ఇంచార్జ్ బండారు శ్రీనివాస్, ఆకుల రామకృష్ణ, కెవి.సత్యనారాయణ రెడ్డి, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కార్యక్రమంలో పాల్గొన్న ఎంఎల్‌ఎ, ఎంపీ

కార్టూ'నిజం'



లబ్ధిదారులకు పింఛన్ల పంపిణీ

బండారులంకలో పింఛన్ల పంపిణీ చేస్తున్న కలెక్టర్

ప్రజాశక్తి - యంత్రాంగం

లబ్ధిదారులకు సామాజిక భద్రత పింఛన్లను బుధవారం పంపిణీ చేశారు. జిల్లాలో జరిగిన పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

అమలాపురం రూరల్: ఎన్టీఆర్ భరోసా పింఛన్ పథకం సామాజిక భద్రతకు భరోసాగా నిలుస్తోందని జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ అన్నారు. బుధవారం బండారులంక గ్రామం నందు సామాజిక భద్రత పింఛన్ల పంపిణీ ప్రక్రియలో కలెక్టర్ ఆర్.ంహేష్ కుమార్, గ్రామ సర్పంచ్ పెనుమాల సునీత పాల్గొని పింఛన్లు పంపిణీ చేశారు కార్యక్రమంలో డిఆర్‌డిఎ పీడీ సాయినాథ్ జై చంద్ర గాంధీ, సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. **రామచంద్రపురం:** ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పేదలకు భరోసాగా నిలుస్తున్నాయని మంత్రి వాసంసెట్టి సుభాష్ అన్నారు. బుధవారం ద్రాక్షారామ, అన్నయ పేట, లోని పలువురు వద్దులకు ఆయన స్వయంగా పింఛన్లు అందజేశారు. అదేవిధంగా పట్నంలోని పలు వార్డుల్లో జరిగిన పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రాజు, ద్రాక్షారామ సర్పంచ్ కొత్తపల్లి అరుణ, పట్టణ టిడిపి అధ్యక్షులు ఉండవిల్లి శివ, మార్కెట్‌యార్డ్ కమిటీ డైరెక్టర్ నారపురెడ్డి బలరాం, గడి గోవిందు తదితరులు పాల్గొన్నారు. **ఆలమూరు:** మూలస్థానంలో జరిగిన పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో ఆలమూరు మండలం టిడిపి అధ్యక్షులు ఈదల సత్తిబాబు, సర్పంచ్ లంక వరప్రసాదరావు పాల్గొని స్వయంగా లబ్ధిదారులకు పింఛన్లను అందజేశారు. కార్యక్రమంలో టిడిపి గ్రామ పార్టీ ప్రెసిడెంట్ గానుగుల చిన్న, ఆకుల సత్యనారాయణ, ఉప్పు లూరి సత్తిపండు, ఇళ్ల శేషాద్రి, బోడపాటి మారుతి, వెత్సా సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు. **ఆత్రేయపురం:** మండల కేంద్రం ఆత్రేయపురంలో వాడపల్లి వెంకటేశ్వర స్వామి ఆలయ నూతన ఛైర్మన్ ముదునూరి వెంకటరాజు, మండల టిడిపి అధ్యక్షులు కుసంపూడి రామకృష్ణ రాజు లబ్ధిదారులకు పింఛన్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు పాల్గొన్నారు. **అమలాపురం:** బోడసకుర్రు టిడ్కో గృహాలలోని పింఛన్ లబ్ధిదారులకు టిడ్కో వసతి గృహాల వద్దనే పింఛన్లను పంపిణీ చేశామని కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ తెలిపారు. అల్లవరం మండలం బోడసకుర్రు పంచాయతీ పరిధిలో గల నూతనంగా మంజూరైన పింఛన్లను సర్పంచ్ రొక్కాల విజయలక్ష్మి చేతులు మీదుగా లబ్ధిదారులకు అందజేశారు. కార్యక్రమంలో ఎంపిటిసి సభ్యురాలు దొమ్మేటి శ్రీ శాంతి భవాని, పాలకవర్గ సభ్యులు అడపా శ్రీను, అయిల వెంకట నాగేశ్వరరావు, మండల తెలుగు యువత అధ్యక్షుడు ముత్యాల బాబి, రొక్కల నాగేశ్వరరావు, పంచాయతీ కార్యదర్శి బి.ఆదిశంకరం పాల్గొన్నారు.

ద్రాక్షారామంలో పింఛన్లు పంపిణీ చేసిన మంత్రి సుభాష్

మూలస్థానం గ్రామంలో లబ్ధిదారునికి పింఛన్ అందజేత

ప్రజలకు విజయదశమి శుభాకాంక్షలు: కలెక్టర్

ప్రజాశక్తి - అమలాపురం

నేడు గురువారం విజయ దశమి పర్వదినాన్ని పురస్కరించుకొని జిల్లా ప్రజలకు కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్ బుధవారం ఒక ప్రకటనలో శుభాకాంక్షలు తెలిపారు. అధర్మంపై ధర్మం గెలిచిన ఈ విజయ దశమి సందర్భంగా మీ కుటుంబాలకు సంతోషం, సమృద్ధి చేకూరాలని ఆశిస్తు న్నానన్నారు. జీవితంలో ప్రతి దశలోను విజయం, ఆనందం, ఆరోగ్యం మరియు శాంతి అలవడాలని ఆయన అన్నారు. రాష్ట్ర ప్రజానీకానికి విజయదశమి శుభాకాంక్షలు తెలిపిన మంత్రి అచ్చెన్నాయుడు

రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

ప్రజాశక్తి - అమలాపురం

రైతు సంక్షేమమే కూటమి ప్రభుత్వానికి ధ్యేయమని వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. విజయదశమి పర్వదినం సందర్భంగా ఆయన రాష్ట్ర ప్రజలందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలను బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. రైతుల సంతోషంగా ఉంటేనే రాష్ట్రం అభివృద్ధి సాధ్యమన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రైతు సంక్షేమానికి ప్రాధాన్యం ఇస్తూ, పంటలకు మద్దతు ధరలు కల్పించడం, రాయితీలు ఇవ్వడం, సాగుకు అవసరమైన విత్తనాలు, ఎరువులు, విద్యుత్తును సమృద్ధిగా అందిస్తున్నామని అన్నారు.

ఎగ్జిబిషన్‌ను ప్రారంభించిన ఎంఎల్ఎ

ప్రజాశక్తి - రావులపాలెం

రావులపాలెంలో న్యూ భాస్కర రెస్టారెంట్ పక్కన విజయ సాయి ట్రేడ్ ఫేర్ ఎగ్జిబిషన్ వారి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన బెంగళూరు ఫ్యాషన్ ఎగ్జిబిషన్‌ను బుధవారం ఎమ్మెల్యే బండారు సత్యానందరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యాపారాభివృద్ధి జరగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆకుల రామకృష్ణ, కెవి.సత్యనారాయణరెడ్డి, గుత్తుల రాంబాబు, కొప్పిశెట్టి ప్రసాద్, కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

అంధుల పాఠశాల ప్రారంభం

ప్రజాశక్తి - అమలాపురం

పట్టణంలోని బాపయ్య అగ్రహారంలో ఎంపీ నిధు తో అభివృద్ధి చేసిన బాయిస్ అంధుల పాఠశాలను మంత్రి వాసంశెట్టి సుభాష్, ప్రభుత్వ విప్ దాట్ల సుబ్బరాజు, ఎంఎల్ఎ అయితాబత్తుల ఆనందరావు, ఎంఎల్‌సి పేరాబత్తుల రాజశేఖర్ ఎంపీ హరీష్ బుధవారం ప్రారంభించారు.అలాగే అమలాపురం బాలయోగి స్టేడియంలో ఎంపీ నిధులతో అభివృద్ధి చేసిన బ్యాడ్మింటన్ కోర్టును ఆయన ప్రారంభించారు.

రెండు గ్రామాల్లో వైద్య శిబిరాలు

ప్రజాశక్తి - కాజులూరు

స్వస్థ నారీ స్వశక్తి పరివార్ కార్యక్రమంలో భాగంగా మండలంలోని మతుకుమిల్లి, అండ్రంగి గ్రామాల్లో వైద్య శిబిరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచ్‌లు పెట్ల వీరనాయుడు, పెద్దిరెడ్డి సుజాత పాల్గొన్నారు. వైద్య శిబిరాల్లో వైద్యులు సౌజన్య శ్రేయ తదితరులు వైద్య సేవలు అందించారు.

బియ్యం మోయలేక ఇబ్బందులు పడుతున్న వృద్ధురాలు

రేషన్ బియ్యం కోసం వృద్ధుల ఇక్కట్లు

ప్రజాశక్తి - రామచంద్రపురం

టౌన్‌లోని 25 వ వార్డులో రేషన్ బియ్యం కోసం ఒక వృద్ధురాలు ఇబ్బంది పడుతూ మోసుకుంటూ వెళుతున్న దృశ్యం బుధవారం చోటుచేసుకుంది. ప్రభుత్వం బియ్యం వ్యాన్లు నిలిపివేసి , 60 ఏళ్ల వయస్సు దాటిన వృద్ధులకు ఇంటికి తీసుకువెళ్ళి రేషన్ అందిస్తారని చెప్పారు. అది ఆచరణలోకి రాలేదు. దీంతో పలువురు వృద్ధులు, వికలాంగులు చాలా ఇబ్బందులు పడుతున్నారు. ప్రభుత్వ అధికారులు ఈ విషయంపై స్పందించి, వృద్ధులకు వికలాంగులకు ఇంటి వద్దకు రేషన్ సరుకులు పంపిణీ చేసేలాగా చర్యలు చేపట్టాలని పలువురు కోరుతున్నారు.

పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న ప్రముఖులు

మధుర శతకం పుస్తకావిష్కరణ

ప్రజాశక్తి - కాట్రేనికోన

లక్ష్మీవాడ గ్రామానికి చెందిన వర్ధమాన కవి ఎలిసే మధు రచించిన మధుర శతకం పుస్తకాన్ని కాట్రేనికోన గ్రంథ నాగేశ్వరరావు కళ్యాణ మండపంలో కీ.శే కొల్లు వెంకటరమణ కుమారుడు కొల్లు సత్యం చేతుల మీదుగా ఆవిష్కరించారు. పెనుమిల్లి గ్రామానికి చెందిన కొల్లు వెంకటరమణ ఫౌండేషన్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో తొలి పుస్తకాన్ని శతావధాని ప్రభాకర దొర్బల ప్రభాకరశర్మకు అందించారు. ఈ సందర్భంగా కవి మధును సత్కరించారు. శత సమీక్షకులు దాడి చంద్రశేఖరరావు పుస్తక సమీక్ష చేశారు. పలువురు కవులకు సత్కారం చేశారు. కథల పోటీలో విజేత లైన విద్యార్థులకు బహుమతులు పంపిణీ చేశారు. సినారా అధ్యక్షత జరిగిన పుస్తక ఆవిష్కరణ కార్యక్రమంలో శ్రీ శ్రీ కావడేడ అంతర్జాతీయ చైర్మన్ కత్తి మండ ప్రతాప్, శతావధాని డాక్టర్ మల్లిశర్మశాస్త్రి, రమణ ఫౌండేషన్ చైర్మన్ కొల్లు ఆనంద్ కుమార్, గన్నవరం తహశీల్దార్ పరమట శ్రీ పల్లవి, కవి మార్కే బాలాచార్య సత్యనారాయణ, ధిక్కారాఫుంద కవి పినిసె సత్య నారాయణ, ఎస్ఐ అవినాష్ తదితరులు పాల్గొన్నారు.

రావులపాలెంలో నిర్వహించిన కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎంఎల్ఎ బండారు

ఘనంగా వృద్ధుల దినోత్సవం

ప్రజాశక్తి,- యంత్రాంగం

జిల్లాలో పలుచోట్ల వృద్ధుల దినోత్సవాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

రావులపాలెం: వృద్ధులను గౌరవించి జాగ్రత్తగా చూసుకోవలసిన బాధ్యత నేటి తరంపై ఉందని ఎంఎల్ఎ బండారు సత్యానందరావు అన్నారు. బుధవారం స్థానిక కాస్మోపాలిటన్ రిక్రియేషన్ క్లబ్ జరిగిన ప్రపంచ వృద్ధుల దినోత్సవం వేడుకల్లో ఎంఎల్ఎ బండారు సత్యానందరావు, జనసేన ఇన్‌ఛార్జి బండారు శ్రీనివాస్, సిఆర్‌సి రూపశిల్పి గొలుగూరి వెంకటరెడ్డి, పిఎసిఎస్ అధ్యక్షుడు కెవి.సత్యనారాయణ రెడ్డి పాల్గొన్నారు. అనంతరం వృద్ధులకు ఎంఎల్ఎ చేతులు మీదుగా నూతన వస్త్రాలు అందజేసి అనంతరం అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో గుత్తుల రాంబాబు, కేతా శ్రీను, కొప్పిశెట్టి ప్రసాద్, తోట స్వామి, తదితరులు పాల్గొన్నారు. **రామచంద్రపురం:** పట్టణంలోని పాత బస్టాండ్ వద్ద బుధవారం వృద్ధుల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. మండల్ లీగల్ సెల్ చైర్మన్ జడ్జి కె.వెంకటేశ్వరావు ఆదేశాలు మేరకు ఏర్పాటు అయిన సమావేశంలో చట్టాలలో వృద్ధులకు హక్కులు ఉన్నాయని వారు సంపాదించిన ధనం ,భూములు, మీ పిల్లలు సమానంగా ఎలాగా పంచుకుంటున్నారు మీ అప్పులను కూడా సమానంగా తీర్చాలని చట్టాలు వివరిస్తున్నాయని తెలియజేశారు. పిల్లలు మిమ్ములను నిర్లక్ష్యం చేసినట్లయితే కేసు నమోదు చేసుకోవచ్చని, ఉచిత న్యాయ సహాయం ద్వారాకోర్టు న్యాయవాదిని ఉచితంగా అపాయింట్ చేస్తారని తెలియజేశారు. కార్యక్రమంలో ప్యానల్ లాయర్ దొమ్మలపాటి సత్యనారాయణ, సుఖీభవ చారిటబుల్ అధ్యక్షులు నాగిరెడ్డి. వెంకన్న కాపు, కన్వీనర్ ఎంద్రా బుల్లబు, కృష్ణ , వృద్ధులు పాల్గొన్నారు. **అంబాజీపేట:** అంబాజీపేట పిహెచ్‌సి ఆధ్వర్యంలో వయోవృద్ధుల దినోత్సవం సందర్భంగా బుధవారం సిహెచ్‌ఒ బి.అప్పారావు వాకలగరువులో వృద్ధాప్యంలో వచ్చే వ్యాధులపై తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. హెల్త్ అసిస్టెంట్ జెవిఎస్ఆర్.ప్రసాద్ మాట్లాడుతూ వృద్ధులు నడకతో వ్యాయామం పెంచుకోవాలని మంచినీళ్లు ఎక్కువగా తీసుకోవాలని సూచించారు కార్యక్రమంలో ఆరోగ్య సిబ్బంది, ఆశా వర్కర్స్, పాల్గొన్నారు.

కాపవరంలో రోడ్డు పనులకు భూమి పూజ చేస్తున్న సర్పంచ్

ఎంపిపి నిధులతో రోడ్డు నిర్మాణ పనులు

ప్రజాశక్తి - రామచంద్రపురం

మండలంలోని కాపవరం గ్రామంలో మండల పరిషత్ 15వ ఆర్థిక సంఘం నిధులు రూ.4లక్షలతో నిర్మించే రోడ్డు పనులకు సర్పంచ్ యనమదల మంగాదేవి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ఎప్పటినుంచో ఇక్కడ రోడ్డు లేక ఇబ్బందులు పడుతున్నామని నిధులు మంజూరు చేసిన ఎంపిపి అంబటి భవానీకి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి సభ్యుడు రెడ్నం సతీష్, ఉప సర్పంచ్ కొల్లపు రాజేశ్వరి, వార్డు సభ్యుల దంగేటి లోవరాజు, మాజీ ఎంపిటిసి సభ్యుడు గీసాల శతకోటి శ్రీనివాస్, మాజీ సర్పంచ్ సత్యనారాయణ, కో-ఆపరేటివ్ డైరెక్టర్ గుంటూరి లోవరాజు , కూటమి నాయకులు వరప్రసాద్‌రావు, దంగేటి ఆశాజ్యోతి, పంతగడ సత్యనారాయణ, గీసాల వెంకట రమణ తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగ విరమణ చేసిన లక్ష్మణమూర్తికి సన్మానం

లక్ష్మణమూర్తి సేవలు ప్రశంసనీయం

ప్రజాశక్తి - ముమ్మిడివరం

ఎపిఎస్ ఆర్‌టిసిలో సుదీర్ఘ కాలం పాటు కండక్టర్‌గా పని చేసిన లింగం లక్ష్మణమూర్తి సేవలు ప్రశంసనీయమని ముమ్మిడివరం ఎస్‌సి వెల్ఫేర్ అసోసియేషన్ కొనియాడింది. లక్ష్మణ మూర్తి మంగళవారం ఉద్యోగ విరమణ చేశారు. స్థానిక రాంజీనగర్‌లోని ఆయన స్వగృహం నందు బుధవారం ఎస్‌సి వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు మట్టా శ్రీనివాసరావు ఆధ్వర్యంలో లక్ష్మణ మూర్తి, కమలా దేవి దంపతులను సన్మానించారు. కార్యక్రమం లో నేరేడుమిల్లి అబ్బులు, దాసరి వెంకటరమణ, కాశి జగ్జీవన్‌రామ్, జనిపల్లి బాలకృష్ణ, నక్కా శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

బాణసంచా తయారీపై అప్రమత్తంగా ఉండాలి

ప్రజాశక్తి - అమలాపురం

బాణసంచా తయారీ, నిల్వ కేంద్రాలపై రెవెన్యూ, పోలీస్, ఫైర్ శాఖల అధికారులు అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ డాక్టర్ ఆర్.మహేష్ కుమార్ ఆదేశించారు. ఇటీవల అయినవిల్లి మండలం విలస గ్రామంలో జరిగిన అగ్నిప్రమాదం బాధాకరమని, ఇలాంటి ఘటనలు మళ్ళీ జరగకుండా అన్ని శాఖల అధికారులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన సూచించారు. ఈ ఘటన నేపథ్యంలో, కలెక్టర్ రెవెన్యూ, పోలీస్, ఫైర్ శాఖాధికారులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జిల్లాలో బాణసంచా తయారీ, నిల్వ కోసం మంజూరు చేసిన లైసెన్సులు, వాటి రెన్యూవల్ వివరాలను సమర్పించాలని ఆదేశించారు. సంబంధిత శాఖల సిబ్బంది తమ పరిధిలోని బాణసంచా తయారీ మరియు నిల్వ కేంద్రాలను తనిఖీ చేయాలని, రక్షణ చర్యలు సక్రమంగా ఉన్నాయో లేదో పరిశీలించాలని కలెక్టర్ స్పష్టం చేశారు. లైసెన్సు పొందిన ప్రదేశంలోనే నిల్వ ఉంచుతున్నారా లేదా అనే విషయాన్ని కూడా తనిఖీ చేయాలని తెలిపారు. ముఖ్యంగా, ఎవరైనా నివాస గృహాలలో బాణసంచా నిల్వ ఉంచినట్లయితే, వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన హెచ్చరించారు. ఈ విషయంలో ఏమాత్రం నిర్లక్ష్యం వహించకూడదని అధికారులను ఆదేశించారు.

బాణసంచా తయారీ కేంద్రాల పరిశీలన

రామచంద్రపురం: జిల్లా ఎస్‌పి రాహుల్ మీనా ఆదేశాల మేరకు రామచంద్రాపురం సిఐ వెంకట నారాయణ తమ సిబ్బందితో బుధవారం బాణసంచా తయారీ కేంద్రాలను, అమ్మకాలకు లైసెన్స్ తీసుకున్న దుకా ణాలను అక్కడ పరిస్థితులను పరిశీలించారు. ఈ తనిఖీలలో భాగంగా, షాపుల్లో బాణసంచా నిల్వ విధానం, భద్రతా చర్యలు, అమ్మకాల సమయంలో తీసుకోవలసిన జాగ్రత్తలు, ప్రమాదాలు జరగకుండా తీసు కోవలసిన జాగ్రత్తలను వారికి వివరించారు. పోలీసుల అనుమతి లేకుండా బాణసంచా నిల్వ చేయడం, విక్రయించటం చట్టవిరుద్ధమని హెచ్చరించారు. ఎవరైనా బాణసంచా అనధికార నిల్వలు, అమ్మకాల సమాచారం తెలిసిన వెంటనే పోలీసులకు తెలియజేయాలని విజ్ఞప్తి చేశారు. అదే విధం గాఎటువంటి ప్రమాదాలకు గురి కాకుండా సురక్షితంగా దీపావళి పండగను జరుపుకోవాలని ప్రజలకు పోలీసులు సూచించారు.

డిమాండ్ల సాధన కోసం వైద్యుల నిరసన

ప్రజాశక్తి - కాకినాడ

సీనియర్ డాక్టర్లకు టైం బాండ్ ఉద్యోగోన్నతులు ఇవ్వాలని, జిఒ ఎంఎస్ నెంబర్ 85, 99 లను రద్దు చేయాలని ఎపి ప్రయిమరీ హెల్త్ సెంటర్స్ డాక్టర్స్ అసోసియేషన్ జిల్లా కమిటీ డిమాండ్ చేసింది. బుధవారం స్థానిక జిల్లా డిఎంహెచ్ఒ కార్యాలయం వద్ద వైద్యులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు, కోశాధికారి డాక్టర్ రాజకుమార్, డాక్టర్ సందీప్, డాక్టర్ విల్సన్ మాట్లాడారు. తమ డిమాండ్లను వైద్య ఆరోగ్య శాఖ కమిషనర్‌కు వారం క్రితమే తెలియచేసినట్లు తెలిపారు. జిఒఎంఎస్ నెంబర్ 85, 99 లను రద్దు చేయాలని, పెండింగ్‌లో ఉన్న హామీలను అమలు చేయాలని విజ్ఞప్తి చేశామని అన్నారు. పిహెచ్‌సి వైద్యులకు గతంలో మాదిరిగా 30 శాతం పీజీ సర్వీస్ కోటా పునరుద్ధరించాలన్నారు. సీనియర్ డాక్టర్లకు టైమ్ బౌండ్ ప్రమోషన్స్ ఇవ్వాల న్నారు. ట్రైబల్ అలవెన్స్, నోషనల్ ఇన్‌క్రిమెంట్స్, సంచార చికిత్స అలవెన్స్ ఇవ్వాలన్నారు. పీజీ కౌన్సెలింగ్‌లో అర్బన్ సర్వీస్, నేటివిటీ సమస్యలు పరిష్కారం చేయాలన్నారు. ప్రభుత్వంతో అనేక చర్చలు జరిగినప్పటికీ సమస్యలు పరిష్కారం కాలేదన్నారు. కార్యక్రమంలో డాక్టర్ ఇందిరా, డాక్టర్ మౌనిక తదితరులు పాల్గొన్నారు.

స్వస్థ్ నారీ సశక్త్ పరివార్ అభియాన్‌పై అవగాహన

ప్రజాశక్తి - యంత్రాంగం

స్వస్థ్ నారీ సశక్త్ పరివార్ అభియాన్ పథకంలో భాగంగా పలుచోట్ల మహిళలకు వైద్యశిబిరాలు బుధవారం నిర్వహించారు. వైద్యాధికారులు, ఎఎన్ఎంలు, ఆశాలు పాల్గొన్నారు. మహిళలు ఆరోగ్యం పై శ్రద్ధ చూపాలని పలు సూచనలు చేశారు. పలు అంశాలపై అవగాహన కల్పించారు.

ఆలమూరు: మండలంలోని చొప్పెల్ల పిహెచ్‌సి వద్ద స్వస్థ్ నారీ సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమం సర్పంచ్ దంగేటి చంద్రకళ బాపనయ్య అధ్యక్షతన నిర్వహించారు. అంగన్‌వాడీలు ఏర్పాటు చేసిన పౌష్టికాహార కిట్లను గర్భిణులకు సీమంతం నిర్వహించి, అందజేశారు.మండలంలో స్వస్థ్ నారీ సశక్త్ పరివార్ అభియాన్ అవగాహన కార్యక్రమాలు బుధవారంతో ముగిశాయని మండల వైద్యాధి కారులు తెలిపారు. కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు ఈదల సత్తిబాబు, డిసి అధ్యక్షుడు మెర్ల గోపాలస్వామి, నేతలు సక్కుమల్ల రాముడు, జాంపోలు నాగేశ్వరరావు, జాంపోలు వెంకట్రావు, బల్ల హరి, దితరులు పాల్గొన్నారు. **ఆత్రేయపురం:** వాడపల్లి గ్రామంలో స్వస్థ్ నారీ సశక్త్ పరివార్ అభియాన్‌లో భాగంగా వైద్య శిబిరం నిర్వహించారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పోచిరాజు బాబురావు, మాజీ సర్పంచ్ అల్లు భాస్కర్ రావు తదితరులు పాల్గొన్నారు.

స్టేట్ రిసోర్స్‌పర్సన్స్‌గా ఇద్దరు ఉపాధ్యాయుల ఎంపిక

ప్రజాశక్తి - ఆలమూరు

ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన డిఎస్‌సి-2025లో ఎంపికైన అభ్యర్థులకు శిక్షణ ఇవ్వడానికి మండలం నుంచి స్టేట్ రిసోర్స్‌పర్సన్లుగా ఉపాధ్యా యులు అద్దరి శ్రీనివాసరావు, ఉడత వెం కటేశ్వరరావు ఎంపికయ్యారు. వీరిద్దరూ గణి తము, ఎన్విరాన్మెంటల్ సైన్స్ నందు కొత్తగా ఎంపికైన డిఎస్‌సి అభ్యర్థులకు అక్టోబర్ 3వ తేదీ నుంచి 10వ తేదీ వరకు కొండ గుం టూరు పాలిటెక్నిక్ కళాశాల నందు శిక్షణ ఇస్తా రని బుధవారం మండల విద్యాశాఖ అధికారి బి.అప్పాజీ తెలిపారు.

రక్తదానం చేసిన సిఐని అభినందిస్తున్న వైద్యులు

రక్త దాతలను ప్రోత్సహించాలి

ప్రజాశక్తి - రాజోలు

పదలో ఉన్న వారి ప్రాణాలు కాపాడేందుకు ఎక్కువ మంది రక్త దానం చేసేలా ప్రోత్సహించాలని గోదావరి సెంట్రల్ డెల్టా ప్రాజెక్టు చైర్మన్ గుబ్బల శ్రీనివాస్ అన్నారు. బుధవారం జాతీయ స్వచ్ఛంద రక్త దాతల దినోత్సవం సందర్భంగా రాజోలు ఏరియా ఆసుపత్రిలో జాతీయ రక్త దాతల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ డయానా అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి గోదావరి సెంట్రల్ డెల్టా ప్రాజెక్టు చైర్మన్ గుబ్బల శ్రీనివాస్, రాజోలు ఎంపిపి కడలి శ్రీదుర్గ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. గుబ్బల శ్రీనివాస్, డాక్టర్ ఎన్.డయానా మాట్లాడారు. అనంతరం రక్త దాతలతో పాటు ఎక్కువ మంది యువకులు రక్తదానం చేసేలా కృషి చేసిన రాజోలు సిఐ టివి.నరేష్ కుమార్, టిడిపి నాయకులు చాగంటి స్వామి, తాటిపాక నీటి సంఘం అధ్యక్షుడు గుండాబత్తుల తాతాజీ, పొదలాడ నీటి సంఘం అధ్యక్షుడు ఉలిశెట్టి లక్ష్మణ్ రావు, వి.పృథ్వీ, వి. రామకృష్ణ, బి.ఆసిఫ్‌లను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి వాణిజ్య విభాగం రాష్ట్ర కార్య నిర్వహణ కార్యదర్శి బోళ్ళ వెంకట రమణ, అడబాల విజయ్, ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అమ్మవారికి వెండి ఆభరణాల అందజేత

ప్రజాశక్తి - ఆత్రేయపురం

ఉచ్చిలి కాలువ రేవులో ఉన్న విజయదుర్గ అమ్మవారికి సర్పంచ్ ఉరింకల మీరమ్మ వారి కుటుంబ సభ్యులు 1.500 కేజీల వెండి ఆభరణాలను బుధవారం అందజేశారు. ఈ ఆభరణాలను ఆలయ అర్చకులకు ఆలయ నిర్వాహకుల సమక్షంలో సమర్పించారు

విధి నిర్వహణలో అప్రమత్తత అవసరం

ప్రజాశక్తి - పెద్దాపురం

భవన నిర్మాణ కార్మికులు పనిలో అప్రమత్తంగా ఉండాలని పాండవగిరి పెయింటింగ్ అధ్యక్షులు వడ్డి సత్యనారాయణ అన్నారు. పెద్దాపురం పాండవగిరి పెయింటింగ్ వర్కర్స్ యూనియన్ విస్తృత సమావేశం బుధ వారం జరిగింది. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికులు పనిలో జాగ్రత్త వహించాలని కోరారు. ప్రమాదాలకు గురివుతున్న కార్మికులను కనీసం ప్రభుత్వం గుర్తించడం లేదని, నష్టపరిహారం ఇవ్వడం లేదని అన్నారు. కార్మికుల సంక్షేమ బోర్డు పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో గౌరవ అధ్యక్షులు నీలం శ్రీను, కోశాధికారి కరణం అప్పన్న, కార్యదర్శి యాసలపు మహేష్, అలీ, చందు తదితరులు పాల్గొన్నారు.

ఆదాయ వనరుల పెంపుదలకు కృషి

ప్రజాశక్తి - కోటనందూరు

గ్రామీణ ప్రాంతాల్లో ఆర్థిక వనరులను పెంచుకునేందుకు కృషి చేయాలని పట్టణ టిడిపి అధ్య క్షుడు చింతమనేని అబ్బాయి అన్నారు. బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో సర్పంచులు, కార్యద ర్శులకు శిక్షణా తరగతులు నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో ఆదాయ వనరుల సమకూర్చు కోవాలని అన్నారు. అనంతరం స్వచ్ఛతాహీ సేవ కార్యక్రమంలో భాగంగా పారిశుధ్య కార్మికులకు వైద్య పరీక్షలు నిర్వహించి, ఉచితంగా మందులు పంపిణీ చేశారు. వారి సేవలను గుర్తించి సన్మానించారు.

దస్తావేజులు పోయినది

నా క్లయింటు అయిన కాకినాడ జిల్లా, కాకినాడ రూరల్ మండలం, తిమ్మాపురం గ్రామం, నాయుడు వీధి, డో.నెం.2-153/డి కాపురస్తులు సంకబత్తుల కాటంస్వామి గారి భార్య **సంకబత్తుల రేణుకదేవి** గారు నాకు ఇచ్చిన సంజాయిషీపై యావన్మందికి తెలియజేయునది ఏమనగా,

నా క్లయింటు తాలూకు ఆస్తి అనగా ప్రత్తిపాడు మండలం, యర్రవరం గ్రామం నందు సర్వే నెం.8లో గల భూమి నా క్లయింటు తన తల్లిగారు దేశలంక నాగమణిగారు వ్రాయించి ఇచ్చిన య.3.00 భూమికి సంబంధించిన ది.17-11-2007 తేదీగల దానపట్టా దస్తావేజు నెం.**3296/2007** (SRO ప్రత్తిపాడు)ను మరియు నా క్లయింటు తండ్రిగారు దేసలంక మూలయ్య గారు వ్రాయించి ఇచ్చిన య.2.00 భూమికి సంబంధించిన ది.17-11-2007 తేదీగల దానపట్టా దస్తావేజు నెం.**3297/2007** (SRO ప్రత్తిపాడు) గల దస్తావేజులను బ్యాగ్‌లో పెట్టుకొని నా క్లయింటు ది.26-09-2025వ తేదీన కాకినాడ రూరల్ మండలం, సర్పవరం రిజిస్ట్రారు వారి ఆఫీసుకు తీసుకొని వెళ్ళుచుండగా సర్పవరం జంక్షన్ వద్ద గల జిరాక్స్ తీయించుకునే నిమిత్తం చూసుకొనేసరికి పైన ఉదహరించిన రెండు ఒరిజినల్ దస్తావేజులు ఎక్కడో పడిపోయినవి. ఎంత వెతికినను కనిపించలేదు.

కావున ఎవరికైన పైన తెల్పిన రెండు ఒరిజినల్ దస్తావేజులు దొరికిన యెడల నా క్లయింటుకు గాని, ఈ క్రింది అడ్రసుకు గాని తెలియజేయగలరు.

కూన వెంకట్రావు, అడ్వకేట్
డో.నెం.2-7, అరవింద్ నగర్, పండూరు జంక్షన్,
కాకినాడ రూరల్ మండలం, సెల్: 9553341177

లింకు దస్తావేజులు పోయినవి

నా క్లయింటు అయిన తెలంగాణా స్టేట్, సికింద్రాబాద్, కవాడిగుడ, డో.నెం.1-4-27/71/193, ప్రస్తుతం కాకినాడ జిల్లా, కాకినాడ రూరల్ మండలం, పెనుమర్తి గ్రామ కాపురస్తులు పులవర్తి శేషసాయి గంగరాజు గారి కుమార్తె మరియు గంగిశెట్టి భార్గవ్ కృష్ణ గారి భార్య **గంగిశెట్టి (పులవర్తి) రమ్యకిరణ్** గారు నాకు ఇచ్చిన సంజాయిషీపై యావన్మందికి తెలియజేయునది ఏమనగా,

నా క్లయింటు ఆస్తి అనగా ది.02-06-2010 సం॥రం తేదీన సామర్లకోట సబ్-రిజిస్ట్రారు ఆఫీసులో నా క్లయింటు కాకినాడ కాపురస్తులు ముత్తా సూర్యనారాయణ గారి కుమారుడు ముత్తా వెంకట మారుతీ మల్లేశ్వర సర్వారాయుడు గారి నుండి దఖలుపడిన సర్వే నెం.27/10రు, పర్మితి 267 చ॥గ॥లు, దస్తావేజు నెం.238/2010, దస్తావేజు నెం.239/2010లకు సంబంధించిన లింకు దస్తావేజులు ది.04-02-1992న సామర్లకోట సబ్-రిజిస్ట్రారు ఆఫీసులో రిజిస్టర్ కాబడిన దస్తావేజు నెం.**283/1992**, దస్తావేజు నెం.**284/1992**లు జిరాక్స్ నిమిత్తం ది.15-09-2025వ తేదీన పెనుమర్తిలో గల మా క్లయింటు ఇంటి నుండి తిమ్మాపురం వచ్చే దారి మార్గంలో పడిపోయినవి. ఎంత వెతికినను దొరకలేదు. కావున ఎవరికైనను దొరికిన యెడల నా క్లయింటుకు గాని, ఈ క్రింది అడ్రసునకు గాని తెలియజేయగలరు. ఈ ఆస్తిపై బ్యాంకు లోన్లు గాని, తనఖాలు గాని లేవు.

దండంగి రామారావు
అడ్వకేటు, తిమ్మాపురం, సెల్: 9912619911

మహారాజశ్రీ కాకినాడ 3వ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టు
I.A. No. 1627/2024 in **O.S. No. 30/2024**

Between:
సురవరపు నిర్మల మరియు వగయిరాలు
-పిటీషనర్లు/వాదులు
AND
మల్లిశెట్టి శేఖర్‌కుమార్ మరియు వగయిరాలు
-రెస్పాండెంట్లు/ ప్రతివాదులు

4వ రెస్పాండెంటు: గుత్తుర్తి నూకరాజు, తండ్రి: వెంకట రమణ, వయస్సు 44 సం॥లు, వ్యాపారము, డోర్ నెం. 4-1-78, సాలిపేట, పిఠాపురం, పిఠాపురం మండలం.

పై నెంబరు పిటీషన్‌లో 4వ రెస్పాండెంటునకు శ్రీ కోర్టు వారి ద్వారా ఎన్నిమార్లు నోటీసులు పంపించిననూ తీసుకొనక బుద్ధిపూర్వకంగా కాలయాపన చేయుచున్నారు. సదరు 4వ రెస్పాండెంటు హాజరు నిమిత్తం ది. **13-10-2025వ సం॥ తేదీకి వాయిదా వేసియున్నారు. మీరు ఆరోజున ఉదయం గం॥ 10.30 ని॥లకు** మీరు స్వయంగా గాని, మీ ప్లీడరు గారి ద్వారా గాని హాజరయ్యి మీ యొక్క ఆక్షేపణలు తెలియజేసుకొనవలెను. లేని ఎడల పై పిటీషన్ మీ పరోక్షమున తీర్మానించబడునని తెలియజేయడమైనది.

ఎన్.రామదాసు
పిటీషనరు తరపు అడ్వకేట్
కాకినాడ, సెల్: 9848012195

SUMMONS

(Substitute service under order V rule 20 CPC as per orders of the Hon'ble Court)
IN THE COURT OF THE III ADDITIONAL DISTRICT JUDGE: KAKINADA
O.S.No.55/2025

Between :
Kovvuri Madhan Mohan Reddy ..Plaintiff
and
Karri Veera RaghavaReddy And Others ...Defendants

To,
Karri Chandra Sekhara Reddy, S/o.Karri Vani, Age: 45 years, Private Job, R/o.Door No.59-19-11/3, Pastorpeta, Kakinada - 533002.
(Defendant No.7)

That as per the orders of the Hon'ble Court Notice is hereby Published that you shall appear before the Hon'ble Court on **27-10-2025** either in person or through your advocate at **10.30 A.M,** if you fail to appear the matter will be heard and decided by the Hon'ble Court as per Law. Hence this substitute service of suit summons published as per the orders of the Hon'ble Court dated:22-09-2025

BATCHU RAJESH, Advocate
#25-6-37/A, Ganjamvari Street,
KAKINADA. Cell: 9848945055

వేలం ప్రకటన

IN THE COURT OF THE IV ADDL. JUNIOR CIVIL JUDGE, KAKINADA
E.P.No.218/2023, O.S.No.242/ 2019

Between:
Polisetti Srinivasulu ...DHr
and
1) Vasamsetti Sreenubabu
2) Smt. Vasamsetti Lakshmi ...JDrs

పై నెంబరు అమలు గ్రంధములో JDrs వద్ద నుండి DHrకు రావలసిన డిక్రీ బాకీకి గాను JDrs తాలూకు ఈ దిగువ షెడ్యూలు దాఖలా ఆస్థిని వేలపు యిస్తీహార్లు షరతులకు లోబడి ది.**17-10-2025** తేదీన ఉదయం గం॥ **10.30** ని॥ల లగాయితూ పై శ్రీ కోర్టువారి ఎదుట బహిరంగ వేలం వేయుదురు. పాడదలచినవారు వచ్చి సదరు వేలం పాటనందు పాల్గొని పాడుకోవలెను. వివరముల కొరకు పై శ్రీకోర్టు నజారత్ నందు గాని, DHr అడ్వకేటు గారి ఆఫీసు నందు గాని తెలుసుకొనవలెను.

SCHEDULE: East Godavari District, Kakinada Urban Mandal, Kakinada city, Kakinada Corporation area, Municipal Ward No.12, Block No.18, Ragampeta, Jamivari Sandhu, an extent of 216.72 sq.yds. or 181.20 sq.mtrs. Out of which joint undivided ½ share comes to 108.36 sq.yds. in which Assessment No.1060012866, D.No.18-4-9, Madrasu Terraced Daba situated within the following boundaries:
East: 47.0 ft. or 14.43 mtrs. - Property of others, **West:** 47.0 ft. or 14.43 mtrs. - Propoerty belongs to Pampana Sai Kumar garu, **North:** 41.0 ft. or 12.49 mtrs. - Property belongs to Pampana Suresh Kumar garu, **South:** 42.0 ft. or 12.80 mtrs. - Jamivari Sandu alias Rajamargam.
With all easementary rights.
DHr Value: Rs.23,00,000/-
Amin Value: Rs.33,50,800/-, JDr Value: Not given

పితాని శ్రీనివాసరావు
అడ్వకేట్, M.R.O. ఆఫీసు వెనుక వీధి
కాకినాడ, సెల్: 9440614459

పలుచోట్ల జిఎస్‌టిపై అవగాహనా ర్యాలీలు

ప్రజాశక్తి - యంత్రాంగం

సూపర్ జిఎస్‌టి .. సూపర్ సేవింగ్స్‌పై జిల్లాలో పలుచోట్ల అవగాహనా ర్యాలీలు బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొని రైతులు తదితరులకు పలు అంశాలపై అవగాహన కల్పించారు.

అంబాజీపేట: వ్యవసాయ మరియు అనుబంధ శాఖలకు సంబంధించిన యంత్రాలు మరియు అనుబంధ శాఖలకు సంబంధించిన వ్యవసాయ పరికరాలు ఇతర ఉత్పత్తులపై తగ్గిన జిఎస్టి రైతులకు ఎంతో ప్రయోజకారిగా నిలుస్తుందని కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్ సూచించారు. మండలం ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపిపి దొమ్మేటి వెంకటేశ్వర అధ్యక్షతన సూపర్ జిఎస్టి, సూపర్ సేవేంగ్స్ పై మండల స్థాయి అవగాహన కార్యక్రమానికి కలెక్టర్ ముఖ్య అతిథిగా విచ్చేశారు. కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి బోసు బాబు, ఆర్‌డిఒ శ్రీకర్, మండల వ్యవసాయాధికారి ఎ.ధర్మ ప్రసాద్ మాట్లాడారు. అనంతరం మాచవరం సర్పంచ్ నాగాబత్తుల శాంతాకుమారి, సుబ్బారావు కలెక్టర్ మహేష్ కుమార్ ను శాలువాతో సత్కరించి జ్ఞాపకను అందజేశారు. కార్యక్రమంలో ఉద్యాన శాఖ అధికారి బివి.రమణ, డిఆర్ డిఎ పీడీ జయచంద్ర గాంధీ, పశుసంవర్ధక శాఖ డిప్యూటీ డైరెక్టర్ కె.మూర్తి, జిల్లా కమర్షియల్ టాక్స్ కమిషనర్, ఇరిగేషన్ డైరెక్టర్ శిరిగినీడి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. **మామిడికుదురు:** మామిడికుదురులో మండల వ్యవసాయశాఖ, అను బంధ శాఖల ఆధ్వర్యంలో సూపర్ జిఎస్‌టి సూపర్ సేవింగ్స్ పై అధికారులు తో రైతులకు అవగాహనా సదస్సు నిర్వహించారు. నగరం వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్‌పర్సన్ పెనుమాల లక్ష్మి, మామిడికుదురు సొసైటీ చైర్మన్ ఈలి శ్రీనివాసరావు, ఎస్‌సి, ఎస్‌టి మానటరింగ్ సభ్యుడు జాలెం శ్రీనివాస రాజా ప్రసంగించారు. కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి సత్యనారాయణ, వెటర్నరీ అధికారి చేగొండి శ్రీరామ్, మత్స్య శాఖ అధికారి కనక ప్రసాద్, కుసుమ శ్రీధర్, ఇంటి మహేంద్ర, రైతులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వివిధ యంత్ర పరికరాలు ప్రదర్శన మరియు టాక్టర్ల ద్వారా అవగాహనా ర్యాలీ నిర్వహించారు. **రామచంద్రపురం:** పట్టణంలో నిర్వహించిన సూపర్ జిఎస్‌టి -సూపర్ సేవింగ్స్ అవగాహనా ర్యాలీలో మంత్రి సుభాష్ మాట్లాడుతూ జిఎస్‌టి సంస్కరణలు దేశ చరిత్రలో నూతన అధ్యాయంగా మిగిలిపోతుందన్నారు. కార్యక్రమంలో కూటమి పార్టీ నాయకులు వాసంశెట్టి సత్యం, జనసేన ఇంచార్జ్ పోలిశెట్టి చంద్రశేఖర్, ఎఎంసీ చైర్మన్ అక్కల రిశ్వంత్ రాయ్, ఎస్ కే పి పి ట్రస్ట్ చైర్మన్ సలాది నాయుడు మాస్టర్, మండలాల అధ్యక్షులు ఉండవిల్లి శివ, తదితరులు పాల్గొన్నారు. **ఆలమూరు:** జిఎస్‌టి పన్నులు తగ్గింపు పై మండలంలోని చొప్పెల్ల పంచాయితీ వద్ద సర్పంచ్ దంగేటి చంద్రకళ బాపనయ్య అధ్యక్షతన బుధవారం అవగాహన ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ఎఒ బి.మీనా, డిసి అధ్యక్షుడు మెర్ల గోపాలస్వామి, కార్యదర్శి వెంకటలక్ష్మి, కూటమి నాయకులు జాంపోలు వెంకట్రావు, సుంకర కామరాజు, తదితరులు పాల్గొన్నారు. **అమలాపురం:** పట్టణంలో బుధవారం జరిగిన సూపర్ జిఎస్‌టి సూపర్ సేవింగ్స్ కార్యక్ర మంలో మంత్రి వాసంశెట్టి సుభాష్, ప్రభుత్వ విప్ దాట్ల సుబ్బరాజు, స్థానిక ఎంఎల్ఎ అయితాబత్తుల ఆనందరావు, ఎంఎల్‌సి పేరాబత్తుల రాజశేఖర్, మెట్ల రమణబాబు, రాజోలు టిడిపి ఇంచార్జ్ గొల్లపల్లి అమూల్య లతో కలిసి ఎంపీ గంటి హరీష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా దుకాణాలు ఇంటింటికీ వెళ్లి కరపత్రాలను పంపిణీ చేశారు.

ఘనంగా రఘుపతి వెంకటరత్నం నాయుడు జయంతి

ప్రజాశక్తి - కాకినాడ, కాకినాడ రూరల్

ప్రముఖ సంఘసంస్కర్త, విద్యావేత్త రఘుపతి వెంకటరత్నం నాయుడు 163వ జయంతిని ఘనంగా నిర్వహించారు. బుధవారం స్థానిక జిల్లా క్రీడా మైదానం వద్ద ఉన్న వెంకటరత్నం నాయుడు విగ్రహానికి ఆర్‌విఎన్ స్టడీ సర్కిల్ ఆధ్వర్యంలో పూలమాలలు వేసి నివాళులర్పించారు. స్టడీ సర్కిల్ కన్వీనర్ ఎన్.గోవిందరాజులు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి వాసిరెడ్డి ఏసుదాసు, కాపు సద్భావన సంఘం నాయకులు బసవా ప్రభాకరరావు, చిట్నీడి శ్రీనివాస్, దళిత ఉద్యమ నేత అయితాబత్తుల రామేశ్వరరావు, యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి టి. రవిచక్రవర్తి, సీనియర్ నాయకుడు ఐ.ప్రసాదరావు, జన విజ్ఞాన వేదిక జిల్లా ప్రధాన కార్యదర్శి జిఎస్.వర్మ పాల్గొని మాట్లాడారు. మచిలీపట్నంలో పుట్టిన రఘుపతి వెంకటరత్నంనాయుడు 1904లో కాకినాడ వచ్చి పిఆర్ కళాశాల ప్రిన్సిపల్‌గా తొలిసారి స్త్రీలకు ప్రవేశం కల్పించి చరిత్ర సృష్టించారని కొనియాడారు. ఎందరో అనాథలను చేరదీసి విద్యాబుద్ధులు నేర్పించారని, దేవదాసి వ్యవస్థకు వ్యతిరేకంగా పోరాడారని తెలిపారు. మద్రాసు యూనివర్సిటీ తొలి తెలుగు వైస్ ఛాన్సలర్‌గా కృషి చేసిన ప్రముఖ విద్యా వేత్త, సర్ బిరుదాంకితుడు అని కొనియాడారు. పిఠాపురం మహారాజా విద్యాదానం చేయడంలో రఘుపతి వెంకటరత్నం నాయుడు కృషిని మరువలేమన్నారు. ఆయన ఆశయాల బాటలో యుటిఎఫ్ కేంద్రంగా ఆర్‌విఎన్ స్టడీ సర్కిల్ కృషి చేస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో రెడ్నం రాజా, అడపా ప్రకాష్‌నాయుడు, గొల్లపల్లి లక్ష్మణరావు, కంచుమర్తి శ్రీనివాస్, సత్యనారాయణ సిద్ధాంతి, యుటిఎఫ్ నాయకులు సిహెచ్. వెంకటరమణ, పెద్దిరాజు, కెవిఎన్.రాజు, మధుకుమార్, అర్జునరావు, శ్రీనివాసాచార్యులు, సిఐటియు నాయకులు మలక వెంకటరమణ, మేడిశెట్టి వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

దస్తావేజు పడిపోయినది

పశ్చిమగోదావరి జిల్లా, పెరవలి మండలం, పిట్టల వేమవరం గ్రామమునకు చెందిన లేటు **గుత్తుల సూర్యనారాయణ,** తండ్రి: పల్లంశెట్టి, వీరి భార్య రామలక్ష్మి, వీరి కుమారులు సత్యనారాయణ ప్రసాద్, లేటు శ్రీనివాసరావు గార్లకు చెందిన **ఒరిజినల్ దస్తావేజు నెంబరు 2128/1985, Dt. 17-9-1985,** పెనుగొండ సబ్ రిజిస్ట్రార్ వారి ఆఫీసులో రిజిస్టరు కాబడిన **ది. 28-9-2025వ తేదీన** రాజమండ్రి కంబాల చెరువు సెంటర్ నుండి శేషయ్యమెట్ట వస్తుండగా మార్గం మధ్యలో పడిపోయినవి. ఈ దస్తావేజులు ఎవరికైనా దొరికిన ఎడల ఈక్రింది అడ్రసుకు తెలియజేయగలరు. తగిన పారితోషకం ఇవ్వబడును.

జి.ఎస్.ప్రసాద్, అడ్వకేట్,
డో.నెం. 12-1-17, శేషయ్య మెట్ట, నల్లా చానల్ వద్ద,
రాజమండ్రి, సెల్: 6304188369